క్లుప్తంగా

మహాసభలను జయప్రదం చేయండి



ధర్పల్లి: వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 28న నిర్వహించనున్న తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని టీపీజీపీడబ్ల్యూ జిల్లా కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం ఆయన కార్మికులతో కలిసి మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికులకు పని భద్రత కల్పించి, న్యాయమైన వేతనాలను అందించాలని పేర్కొన్నారు. కార్మికులు ఆశన్న, సాయిలు, సాయినాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: కోటగల్లిలోని శంకర్ భవన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా పరీక్ష ప్యాడ్స్, కంబాక్స్ బాక్సులు, బిస్కెట్ ప్యాకెట్స్‌ను శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పంపిణీ చేశారు. సభ్యులు రామ్మోహన్, శ్రీనివాస్, దయాకర్, సంతోష్, సతీష్, రాజశేఖర్ ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



నిజామాబాద్‌అర్బన్: నగరంలో అనుమతులు లేని అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ కాలేజ్ ఏర్పాటు చేసిన హోర్డింగ్స్‌ను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని టీజీవీపీ నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మంద మకరందుకు వినతిపత్రం అందజేశారు. టీజీవీపీ నాయకులు మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు. నాయకులు బొబ్బిలి కళ్యాణ్, అనిరుధ్‌రాజ్, వినయ్, మహేష్, వినీత్, సుజిత్ పాల్గొన్నారు.

క్రీడాకారిణులకు సన్మానం



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన పలువురు విద్యార్థినులు ఇటీవల వివిధ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. దీంతో శుక్రవారం సదరు విద్యార్థినులను సంస్థ ప్రాంతీయ సమన్వయాధికారిణి (ఆర్‌సీవో) అలివేలు, ప్రిన్సిపాల్ సంగీత ఘనంగా సత్కరించారు. ఫిజికల్ డైరెక్టర్ నీరజారెడ్డి, పీఈటీ జోత్స్న, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

ఖలీల్‌వాడి: ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడు పసుల రాజు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా నగరంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయనకు పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు దేగాం యదాగౌడ్ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నాయకులు వినోద్‌కుమార్, దంతాల ఆనంద్, బొబ్బ నరసింహరావు, రాజశేఖర్, శ్రీనివాస్‌బాబు, సత్యనారాయణ, పోతని సత్యం, శంకర్ ముదిరాజ్, అశోక్ ఆర్యపల్లి, రవి, రాములు, ఫిరోజ్, కాంతాబాయి, విష్ణు, సాయిలు, హరీష్, రమణ, బాలాజీ గౌడ్, శ్రీనివాసరావు, రమేష్, రాజేష్ చౌదరి, శ్రీకాంత్ గౌడ్, చెన్నమ్మ, రవీందర్, భరత్, లక్ష్మణ్, నరేష్ ఉన్నారు.

ఎంపీ లక్ష్మణ్‌కు భగవద్గీత అందజేత



సుభాష్‌నగర్: బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్‌కు శుక్రవారం మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ భగవద్గీతను అందజేశారు. హైదరాబాద్‌లో ఎంపీని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించారు. ప్రతి ఇంట్లో భగవద్గీత ఉండాలనే ఉద్దేశంతో ఇప్పటివరకు 5వేలకుపైచిలుకు భగవద్గీతలను పంపిణీ చేశానని జ్ఞానేందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయనను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

బాల్కొండ: మండల కేంద్రంలో మొరం మాఫియా ఆగడాలను అరికట్టి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన రియాజ్ శుక్రవారం తహసీల్దార్ శ్రీధర్‌కు వినతి పత్రం అందజేశారు. మొరం అక్రమ రవాణాను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు.



తెయూలో జెండా వందనం చేస్తున్న రిజిస్ట్రార్ యాదగిరి



స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో సిరికొండ విద్యార్థులు



ధర్పల్లి మండలంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు



మంచిప్పలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా



ఆఫీసర్స్ క్లబ్‌లో జెండా ఎగురవేసి జాతీయగీతం ఆలపిస్తున్న కలెక్టర్, క్లబ్ కమిటీ సభ్యులు..



నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో..



సీపీ క్యాంప్ కార్యాలయంలో..

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. మండలకేంద్రాలు, గ్రామాల్లో ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో అలరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు ఇటీవల క్రీడాపోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులను అందజేశారు. అలాగే పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. నగరంతోపాటు ఆయా మండలాల్లోని వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద ఆయా పార్టీల శ్రేణులు జాతీయ జెండా ఎగురవేసి, వందనం చేశారు. తెలంగాణ యూనివర్సిటీలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. టీఎస్ఎస్‌పీ ఏడో బెటాలియన్ వద్ద కమాండెంట్ రాంప్రకాష్ జెండాను ఎగురవేసి వందనం చేశారు. 2024లో బెటాలియన్‌కు చెందిన అధికారులు, సిబ్బంది సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అడిషనల్ కమాండెంట్ సత్యనారాయణకు మహోన్నత సేవా పతకం, ఏఆర్ఎస్సై లక్ష్మారెడ్డికి ఉత్తమ సేవా పతకం, వెంకట్‌రెడ్డి, సీహెచ్. లక్ష్మయ్యలకు సేవా పతకం ప్రకటించినట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఏఆర్ఎస్సై వెంకటరెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్ ప్రకటించిందన్నారు.



డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయంలో..



నడిపల్లిలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో..



డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో..



సిరికొండ తహసీల్ కార్యాలయంలో..



ధర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



కొలిప్యాక్ గ్రామంలో..



పడకల్ గ్రామంలో..



ఇందల్వాయి మండల పరిషత్ కార్యాలయంలో..



నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో..



రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..



నగరంలోని వైఎస్సార్ స్కూటర్ రిపేరింగ్ వర్క్‌షాప్ వద్ద..



పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



గాయత్రినగర్‌లోని రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో..



నగరంలోని కవిత కాంప్లెక్స్‌లో..



నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో..



న్యాల్‌కల్‌రోడ్డు రోటరీ క్లబ్‌లో..



నగరంలోని డీసీసీబీ కార్యాలయంలో..



ఐడీసీఎంఎస్ కార్యాలయంలో..



టీఎన్‌జీవో కార్యాలయంలో..



సీపీఐ కార్యాలయంలో..



నగరంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో..



నగరంలోని బీజేపీ కార్యాలయంలో..



టీడీపీ ఆధ్వర్యంలో..



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో..



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



నగరంలో కాకతీయ విద్యార్థుల నృత్య ప్రదర్శన



నగరంలో జాతీయ జెండాలతో చిన్నారులు

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,125	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,130		

– నిజామాబాద్ బిజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కెప్టెన్ మిల్లర్(తెలుగు)-10.30 హనుమాన్(తెలుగు)- 1.20. 4.25.7.30. 10.30
స్క్రీన్-2	గుంటూరుకారం - 1.30. 7.30
స్క్రీన్-3	హనుమాన్(తెలుగు) -10.25. కెప్టెన్ మిల్లర్(తెలుగు) - 1.30. 7.40 ఫైటర్ (హిందీ) 3డీ 4.25.7.20. 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఫైటర్ (హిందీ) -3డీ- 8.40. 12.15. 3.50. 7.25. 11.00
స్క్రీన్-2	హనుమాన్(హిందీ)-12.00.3.20. 6.40.10.00
స్క్రీన్-3	గుంటూరుకారం-3.40. 10.10 నా సామిరంగ(తెలుగు)-7.00
స్క్రీన్-4	అయలాన్(తెలుగు)-12.50.7.20 కెప్టెన్ మిల్లర్(తెలుగు)-4.10.10.40
దేవి	హనుమాన్(తెలుగు)
నటరాజ్	ఫైటర్(హిందీ)
లలితామహల్	గుంటూరు కారం(తెలుగు)
విజయ్	కెప్టెన్ మిల్లర్ (తెలుగు)

నూతన కార్యవర్గం ఎన్నిక

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల పాస్టర్స్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇమ్మానుయేల్, ఉపాధ్యక్షుడిగా పాల్, జనరల్ కార్యదర్శిగా మనోహర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, మీడియా ఇంచార్జ్‌గా జేజే శ్యామ్‌లను యూనియన్ సభ్యులు ఎన్నుకున్నారు.

నందిపేట మండల ముస్లిం కమిటీ..

నందిపేట్ (ఆర్మూర్): నందిపేట మండల ముస్లిం మైనార్టీ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాల మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శుక్రవారం ఖుదన్పూర్‌లోని షాదీఖానా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకొన్నారు. కమిటీ అధ్యక్షుడిగా మహమ్మద్ జావిద్(ఖుదన్పూర్) ఉపాధ్యక్షులుగా షేక్ ఫరీద్(తొండకూర్), మొయిన్(మల్లారం), కార్యదర్శిగా మహమ్మద్ అక్బర్(డొంకేశ్వర్), తదితరులు ఎన్నికయ్యారు.

పిల్లలకు స్వర్ణామృతం పంపిణీ

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో శుక్రవారం పిల్లలకు స్వర్ణామృతం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహరాజ్ 14 సంవత్సరాల లోపు పిల్లలకు స్వర్ణామృత ప్రాశన చుక్కలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్ణామృత ప్రాశన వల్ల మేధోశక్తి, రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.

రక్తదాన శిబిరం

రెంజల్(బోధన్): బోర్గాంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్, హింద్ సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని సర్పంచ్ వాణి, జెడ్పీటీసీ విజయ ప్రారంభించారు. రెడ్‌క్రాస్ డివిజన్ ఉపాధ్యక్షుడు అష్ఫాక్ అహ్మద్, హింద్ సొసైటీ అధ్యక్షుడు మసూద్, ఎంపీటీసీ రుక్మిణీ తదితరులు పాల్గొన్నారు.

నూతన మీసేవా, సీఎస్‌ఈ కేంద్రాలకు అనుమతివ్వొద్దు

సుభాష్‌నగర్: జిల్లాలో నూతనంగా మీసేవా కేంద్రాలు, సీఎస్‌ఈ కేంద్రాలకు అనుమతి ఇవ్వవద్దని ఆధార్, మీసేవ, సీఎస్‌ఈ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు వారు శుక్రవారం నగరంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా మీ సేవా కేంద్రాలు నష్టాల్లో నడుస్తున్నాయని తెలిపారు. దీంతో కొత్త మీ సేవా కేంద్రాలు, సీఎస్‌ఈ కేంద్రాలకు అనుమతి ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల మీసేవా కేంద్రాల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు కలెక్టర్‌కు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు చందుపట్ల శ్రీనివాస్, నాయకులు గోనే విశ్వనాథం, సితారే క్షవిన్, సబ్బని ధర్మానందన్, పెద్దోళ్ల కిషోర్‌గౌడ్, చుక్కల రాజేష్, నాగేశ్వర్, ఎండీ ఫసీ, బండి రవి పాల్గొన్నారు.